epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 41 | బుధవారం | 29.05.2024

## చావుకు 'కోడ్'

# అడ్డంట..!

- అంతిమ యాత్రకు పంచాయతీ ట్రాక్టర్ ఇచ్చేందుకు నిరాకరణ
- అధికారి తీరుపై గ్రామస్తుల మండిపాటు



**కొందరు అధికారులు** ప్రజా సేవ కోసం నిత్యం పరితపిస్తారు.. జనానికి మంచి చేసేందుకు కొన్ని సార్లు రూల్స్‌ను సైతం పక్కన పెట్టి ముందుకు సాగుతుంటారు.. అలాంటి వారిని జనం ఎప్పటికీ మర్చిపోరు.. కానీ ఈ అధికారి మాత్రం మానవత్వం బొత్తిగా కనిపించని కరుణామయుడు.. నీతులు వల్లించే ధర్మసూక్తుడు.. నియమాలు బోధించే ప్రబోధకుడు.. గురివింద గింజను పోలిన గురుమర్యాధస్తుడు.. నేను సుబ్బిని.. సుద్ధపూసను అంటూ ఊదరగొట్టే ఉత్తమోత్తముడు.. ఓ నిరుపేద మహిళ చావు నిర్వహించేందుకు ఆయన గారు చెప్పిన నియమాల మాలతో జనం చిర్రెత్తిపోయారు.. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలో జరిగిన ఈ ఘటన పూర్తి వివరాలు స్థానికుల కథనం ప్రకారం..జిల్లాలోని లింగాలఘనపురం మండలం నవాబుపేటలో ఆలంశెట్టి సుగుణమ్మ (59) అనే మహిళ కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. పేద కుటుంబానికి చెందిన ఆమెకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. పెద్దగా బంధువులు కూడా ఎవరూ లేరు. అయితే ఆమె అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎర్రటి ఎండలో శవాన్ని తీసుకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని శ్మశానవాటిక వరకు శవాన్ని మోసేందుకు స్థానిక పెద్దలు పంచాయతీ ట్రాక్టర్ కోసం విజ్ఞప్తి చేశారు. కానీ.. ఇక్కడి ఓ మండల స్థాయి అధికారికి ఎన్నికల కోడ్ అడ్డు తగిలిందట.. అందుకే ట్రాక్టర్ ఇవ్వడం కుదరని పేర్కొన్నాడు. ఇది విన్న మానవతా వాదులకు సదరు అధికారి విడ్డూరపు మాటలుపై తీవ్రంగా ఆగ్రహించారు. ఇలాంటి ప్రభుద్ధులకు కాలమే తగిన సమాధానం చెప్పక తప్పదని.. సుబ్బిని.. సుద్ధపూసని అని చెప్పకునే అధికారికి తగిన శాస్తి జరగక మానదు.. అంటూ శాపనార్ధాలు పెడుతున్నారు. ఓ నిరుపేద మహిళ అంత్యక్రియలకు మానత్వంతో సాయం అందించని ఆ అధికారిపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. సారు గారు.. అన్ని పనులు నిబంధనల ప్రకారం చేస్తున్నాడా..! ఇక ముందు చేస్తాడా..! తామూ చూస్తామని వారు పేర్కొన్నారు. ఆయన తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

*- జనగామ, మన చౌరాస్తా ప్రతినిధి*



2 లో

## ఓట్ల లెక్కింపుపై

# అవగాహన ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా

## ముంపు గ్రామాలపై

# సీతక్క సమీక్ష

- ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు
- ఏటూరు నాగారం నుంచి రామన్నగూడెం ఎక్కల వరకు కట్టకు మరమ్మతులు



3 లో



3 లో

## గడువులోపు పనులు

# కంప్లీట్ కావాలి

- అడిషనల్ కలెక్టర్ పింకేశ్ కుమార్